క్లుప్తంగా

ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి



మొక్క నాటుతున్న సర్పంచ్

కొండమల్లేపల్లి : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమవంతుగా బాధ్యతగా మొక్కలు నాటాలని కొండమల్లేపల్లి సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని డివైడర్‌పై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హనుమంతుకు నివాళి



హనుమంతు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

నాగార్జునసాగర్ : స్థానిక బీఆర్ఎస్ నాయకుడు అంజి తండ్రి హనుమంతు అనారోగ్య సమస్యతో నందికొండ పైలాన్ కాలనీలో శనివారం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, తిరుమలకొండ మోహన్‌రావు, ఈర్ల రామకృష్ణ, మంగ్తానాయక్‌లు మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం



వార్షికోత్సవంలో పాల్గొన్న ఎస్ఐ రామ్మూర్తి

అడవిదేవులపల్లి : మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి ద్వితీయ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచామృత అభిషేకాలు నిర్వహించిన అనంతరం సహస్రపడ అలంకరణ కన్నుల పండువగా నిర్వహించారు. హనుమాన్ హోమాలు, శ్రీరామ మూల మంత్ర హోమం, శాంతి హోమం నిర్వహిచిన తరువాత అన్నదానం చేశారు. అనంతరం భక్తులు వేసిన కోలాటం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామ్మూర్తి, సర్పంచ్ కొండలు, సింగన్న, కోటేశ్వరశర్మ దీక్షితులు తదితరులు పాల్గొన్నారు.

'రైల్వే మంత్రికి లేఖ రాయడంతోనే సమస్య పరిష్కారం'

మిర్యాలగూడ : మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలో విద్యుత్‌లైట్లు వెలగక ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారని రైల్వే మంత్రి అశ్విన్‌వైష్ణవ్‌కు తాను లేఖ రాసినట్టు పట్టణానికి చెందిన రాష్ట్రపతి అవార్డు గ్రహీత రామానుజాచార్యులు తెలిపారు. శనివారం మిర్యాలగూడ రైల్వే సూపరింటెండెంట్ తారకేశ్వర్‌ను ఆయన కలిసి మాట్లాడారు. లేఖ రాసిన మూడు రోజుల వ్యవధిలో విద్యుత్ లైట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా రైల్వే సిగ్నళ్లు, స్టేషన్‌లో విశాఖ, నారాయణాద్రి రైళ్ల నిలిపేలా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారుల తీసుకెళ్లినట్లు తెలిపారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



బహుమతులు అందజేస్తున్న చెరుపల్లి సీతారాములు

చిట్యాల : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా చిట్యాలలో శనివారం ఐద్వా, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు ఆయన బహుమతులు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షుడు పాలడుగు ప్రభావతి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, ప్రజా సంఘాల నాయకులు జిట్ట నగేష్, శీలా రాజయ్య, కందుల అనిత, మేడి సుగుణమ్మ, బొడ్డు లక్ష్మి, మమత పాల్గొన్నారు.అదే వి.దంగా చిట్యాల పట్టణంలోని 11వ వార్డు కౌన్సిలర్ పద్మజలందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.

వైభవంగా గోదారంగనాథుల కల్యాణం



దేవరకొండలో గోదారంగనాథుల కల్యాణంలో పాల్గొన్న గుత్తా, ఎమ్మెల్యే



తిరుమలగిరిలో గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు

దేవరకొండ : పట్టణంలోని గరుడాద్రి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ గోదారంగనాథుల తిరు కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామివారి కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌లు కల్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలని తద్వార మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. అనంతరం కల్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు ఆలంపల్లి నర్సింహా, ప్రధాన కార్యదర్శి దొడ్డి అశోక్, కోశాధికారి శిరందాసు కృష్ణయ్య, ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, చీదెళ్ల వెంకటేశ్వర్లు, టీవీఎస్ రెడ్డి, నక్క వెంకటేశ్‌యాదవ్, కుంటల విజయ్, పానుగంటి మల్లయ్య, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో శ్రీరంగనాయక గోదాదేవి కల్యాణం శనివారం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డి, ఆలయ చైర్మన్ నాగేండ్ల వెంకట్‌రెడ్డి, ఆయన ప్రధాన అర్చకులు మురళీధరచార్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిడమనూరు : మండలంలోని ముప్పారం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం గోదాదేవి–రంగనాథస్వామిల కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మేరెడ్డి వెంకటరమణ, శివాలయం చైర్మన్ లింగప్ప, మాజీ సర్పంచ్‌లు చెన్నకేశవరెడ్డి, గంగాదర్, కంచి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

హాలియా : ధనుర్మాసోత్సవం ముగింపు సందర్భంగా శనివారం హాలియా పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అర్చకులు వెంకటాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణ్యాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. గోదాదేవి కల్యాణంలో హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కల్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : భోగి పండుగ సందర్భంగా మండలంలోని అవంతీపురం శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. సంక్రాంతి పర్వదినం కావడంతో పాటు శనివారం కూడా తోడవడంతో భక్తులు ఆలయానికి పోటెత్తారు. ఈ సందర్భంగా వేద మూర్తుల సమక్షంలో నిర్వహించిన గోదాదేవి కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. అలాగే పట్టణంలోని సీతారాంపురంలోని శ్రీ రుక్మిణీ సత్యభామ గీతామందిర్‌లో శ్రీ గోదాదేవి రంగనాథస్వామి కల్యాణాన్ని అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బండారు కుశలయ్య గౌరవ అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ నాగలక్ష్మి దంపతులు, వెంకట దుర్గాప్రసాద్, వీబ్రహ్మం, యాదగిరి పాల్గొన్నారు.

పెద్దవూర : మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో శ్రీరంగనాయక గోదాదేవి కల్యాణం శనివారం కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి గోవర్ధనావిజయనగరమాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ అర్బన్ లో..



హాలియా : కల్యాణంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ పార్వతమ్మ శంకరయ్య



పెద్దవూరలో..

సమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకం



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ : సమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం మాడ్గులపల్లి మండలంలోని ఆగామోత్కూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామీణ వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత సమసమాజ నిర్మాణం కోసం, ప్రజల కోసం పనిచేసే నాయకులను ఎన్నుకోవాలన్నారు. యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి మంచి పేరు తెచ్చుకోవాల న్నారు. క్రీడాకారులు గ్రామానికే పరిమితం కాకుండా జాతీయ స్థాయికి ఎదిగి తమ ప్రతిభను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, నాయకులు పతాని శ్రీను, బంటు రాజు, బొడ్డు శివ, రాంబాబు, బొల్లెపల్లి రాజు, శ్రీకాంత్, నక్కా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

నల్లగొండ రూరల్ : కనగల్ మండలంలోని యడవల్లిలో ముత్యాలమ్మ దేవాలయ నిర్మాణానికిగాను బీఆర్ఎస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ శనివారం గ్రామస్తులకు రూ.1,00,116 విరాళం అందజేశారు. యడవెల్లి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్, షెటిల్, ముగ్గుల పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. అలాగే కనగల్ మండలంలోని లింగోటం గ్రామానికి చెందిన గునాలపురి నాగయ్య కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వజ్రం, నాగరాజు, ఉపేందర్, శంకర్, పరమేష్, కాశయ్య, జనార్దన్, నర్సింహ, శ్రీనివాస్, నరేష్, ధనరాజ్, శేఖర్‌రాములు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రామాలయంలో ఎమ్మెల్యే భగత్ పూజలు



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే భగత్

హాలియా : శబరిమల అయ్యప్ప స్వామి మకర జ్యోతి దర్శనం సందర్భంగా శనివారం పట్టణంలోని సీతారామాలయంలో ఎమ్మెల్యే నోముల భగత్ పూజలు నిర్వహించారు. గురుస్వాములు పానుగంటి మల్లయ్య, గోవింద్, రాంబాబు ఆధ్వర్యంలో ఆలయంలో అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకం చేశారు. అనంతరం అయప్పస్వామికి స్వాములు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గౌరవ సలహాదారు శంకరయ్య, పట్టణ అధ్యక్షుడు ముత్యాలు, మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, కో ఆప్షన్ సభ్యుడు చాపల సైదులు, రావిల్ల చెన్నయ్య, చిన్న, శ్రీను, రమణారెడ్డి, కృష్ణయ్య, బాలకృష్ణ, సందీప్, రాజు, నాగరాజు, రామాలయ పూజారి రమణశాస్త్రీ, బీష్మాచారి పాల్గొన్నారు.

కళాభిరుచికి అద్దంపట్టిన ముగ్గులు



మహిళలు వేసిన ముగ్గులను పరిశీలిస్తున్న కుందూరు సుమతిజానారెడ్డి



సుమతిజానారెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నేతలు

హాలియా : మహిళల కళాభిరుచికి, సంస్కృతి, సంప్రదాయాలకు ముగ్గులు అద్దంపడుతున్నాయని సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి సతీమణి కుందూరు సుమతిజానారెడ్డి అన్నారు. హాలియా మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆకాంక్ష స్కూల్‌లో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ముగ్గుల పోటీ ఎంపికలో న్యాయనిర్ణేతలను సందిగ్ధంలో పడవేసేంత గొప్పగా ముగ్గులు వేసిన మహిళలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.వీరితో పాటు పోటీల్లో పాల్గొన్న మహిళలు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు చింతల దీప్తి, వర్ర వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, ఓబీసీ పట్టణ అధ్యక్షుడు కుకడాల ఆంజనేయులు, నాయకులు కుందూరు రాజేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, మజహార్‌మొహినుద్దీన్, పాండునాయక్, వర్కాల శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, ఉపేందర్‌రెడ్డి, గోవర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

హమాలీ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన సభ్యులు

మిర్యాలగూడ : సీఐటీయూ అనుబంధ సంఘం దామరచర్ల ఫర్టిలైజర్స్ హమాలీ వర్కర్స్ యూనియన్ మండల నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎరుకచర్ల మహేష్, ఉపాధ్యక్షులుగా రాపోలు కోటయ్య, ప్రధాన కార్యదర్శిగా చిన్నబోయిన కిరణ్‌కుమార్‌లతోపాటు మరికొందరిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ దామరచర్ల మండల కన్వీనర్ బైరం దయానంద్ మాట్లాడుతూ ప్రభుత్వం హమాలీ కార్మికులకు కనీస వేతనం, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, పని భద్రత కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, డబుల్‌బెడ్‌రూంలు పంపిణీ చేయాలన్నారు. 60ఏళ్లు దాటిన కార్మికులందరికీ పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల శివయ్య, ఖాదర్‌బాషా, పోలెపల్లి నాగేశ్వర్‌రావు, సైదులు, వెంకయ్య, నాగేశ్వర్‌రావు, జడ సైదులు, అమర్, వీరబాబు, సైదా, నరసింహా, హుస్సేన్, అంజి పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ విగ్రహం బహూకరణ

నల్లగొండ టూటౌన్ : స్థానిక ఛత్రపతి శివాజీ స్పోర్ట్స్ క్లబ్‌కు మహారాష్ట్ర నుంచి తీసుకువచ్చిన ప్రత్యేకమైన మినీ ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సంస్థల యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర దశరథ్ గౌడ్ శనివారం అందజేశారు. అనంతరం క్లబ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు, ఫుట్‌బాల్ కోచ్ మద్ది కరుణాకర్‌ను శాలువాలతో సత్కరించారు. అదే విధంగా స్వామి వివేకానంద పుస్తకాలు అందజేసి మాట్లాడారు. రాబోయే రోజుల్లో అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల వెంకటేష్, బుర్ర నిఖిత్ గౌడ్, సింగారం మహేష్, సింగారం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం




విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఆర్డీఓ జయచంద్రారెడ్డి

రామగిరి(నల్లగొండ): క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని నల్లగొండ ఆర్డీఓ జయచంద్రారెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో తిప్పర్తిలో క్రికెట్ టోర్నమెంట్, అలాగే మండలంలో 10 గ్రామాల్లో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలైన వారికి శనివారం బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్డీఓ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ రొట్టెల రమేష్, మన్నెం భిక్షం, భీమగాని గణేష్, తుమ్మల పద్మ, ఊట్కూరు మధుసూదన్ రెడ్డి, దండెంపల్లి సరోజ, లింగయ్య, గంటెకంపు రమణయ్య, జంజరాల సైదులు, రాకేష్‌రెడ్డి, మైల సైదులు, సురేష్, గౌతమి, ఉమా, భిక్షం, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాల్లో శనివారం భోగి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వేకువజామునే మహిళలు ముంగిళ్లలో రంగురంగుల ముగ్గులతో పాటు గొబ్బెమ్మలను తీర్చిదిద్దారు. చిన్నారులపై భోగి పండ్లు ఉంచి ఆశీర్వచనాలు అందించారు.

– సాక్షి, నెట్‌వర్క్



పెద్దవూరలో చిన్నారులకు భోగిపండ్లు పోస్తున్న యువతి



మిర్యాలగూడ అర్బన్ : బహుతులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి, తదితరులు

ఆర్మీ నుంచి ప్రజాసేవలోకి..

- 2018లో రిటైర్డ్ అయిన నల్లగొండ సుధాకర్
- ఆ తరువాత మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నిక





హాలియా : 2001 డిసెంబర్ 3న ఆర్మీలో చేరిన నల్లగొండ సుధాకర్ సుమారు 17 సంవత్సరాల 27 రోజుల పాటు దేశసేవ చేసి 2018 డిసెంబర్‌లో ఏసీపీ హవల్దార్ ర్యాంక్ నుంచి పదవీ విరమణ పొందాడు. హాలియా పట్టణానికి చెందిన నల్గొండ వెంకయ్య, వెంకటమ్మ దంపతుల చిన్న కుమారుడు సుధాకర్. పదో తరగతి వరకు స్థానికంగా చదివాడు. హైదరాబాద్ సరూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీపీ గ్రూప్‌లో చేరిన సమయంలో దేశసేవ చేయాలని ఆసక్తి కలిగింది. 2001 డిసెంబర్ 3న ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలోని ఆర్మీ ట్రైనింగ్ సెంటర్‌లో చేరి ఏడాది పాటు శిక్షణ పొందాడు.

2003లో ఉద్యోగ సాధన..

ఆర్మీ మెడికల్ క్రోప్స్ (AMC)గా ఉద్యోగం సాధించి తొలిసారిగా మణిపూర్‌లో విధుల్లో చేరాడు. అక్కడ 2003 నుంచి 2006 వరకు విధులు నిర్వహించారు. ఆ తర్వాత మహారాష్ట్రలో 2006 నుంచి 2009 వరకు ఆర్మీ గా విధులు నిర్వహించారు. 2009 నుంచి 2012 వరకు జమ్మూకాశ్మీర్‌లో, 2013 నుంచి 2014 వరకు ఏడాది పాటు ఢిల్లీలో, 2014 నుంచి 2016 వరకు సికింద్రాబాద్‌లో, 2016 నుంచి 2018 వరకు చండీఘర్‌లో పని చేశారు. తర్వాత ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో 2018 డిసెంబర్ 31న ఆర్మీగా సుధాకర్ పదవీవిరమణ పొందాడు.

ప్రజాసేవలో సుధాకర్..

ఉద్యోగ విరమణ అనంతరం అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఓపెన్ డిగ్రీ పూర్తిచేశాడు. కాకతీయ యూనివర్సిటీ వరంగల్‌లో డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా ఎంఏ పొలిటికల్ సైన్స్ చేశాడు. ప్రజలకు సేవచేయలనే ఉద్దేశంతో హాలియాకు వచ్చాడు. అదే సమయంలో హాలియా నూతన మున్సిపాలిటీ ఏర్పాటు కావడంతో పట్టణంలోని ఐదో వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. తర్వాత అధికార పార్టీలో చేరిన సుధాకర్‌ను వైస్ చైర్మన్‌గా ఎన్నుకున్నారు. 17 ఏళ్ల పాటు దేశసేవ చేసిన ఆయన మూడేళ్లుగా ప్రజాసేవలో రాణిస్తున్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి



తక్కెళ్లపాడులో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా తాను నిరంతరం పనిచేస్తానని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలంలోని తక్కెళ్లపాడు గ్రామానికి ఎస్‌డీఎఫ్ గ్రాంట్ ద్వారా రూ.20లక్షలు, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ గ్రాంట్ ద్వారా రూ.15లక్షలు మంజూరు కాగా నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, సర్పంచ్ చౌగాని భిక్షంగౌడ్, ఎంపీటీసీ పాశం హైమావతినరసింహారెడ్డి, నాయకులు ఎల్లమ్మ, భూక్యా సైదానాయక్, ఈశ్వర్‌నాయక్, శేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

కుందూరు వరలక్ష్మీ 3వ వర్ధంతి సందర్భంగా దామరచర్ల మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలను ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు వీక్షించి విజేదలకు బహుమతులు అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ జిల్లా వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, జిల్లా రైతుబంధు సమితి సభ్యులు వీరకోటిరెడ్డి, జెడ్పీటీసీ లలిత హాతీరాం, నాయకులు యూసూఫ్, నాగుల్‌మీరా, పెదకోటిరెడ్డి, సైదిరెడ్డి, లక్ష్మీసత్యనారాయణ, శ్యాంసుందర్‌రెడ్డి, నర్సయ్య, వెంకటేశ్వర్లు, ఖాసీం, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌నాయుడు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను మార్చిలోగా పూర్తిచేయాలి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : దేవరకొండ నియోజకవర్గ పరిధిలో ఎస్‌డీఎఫ్, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన వివిధ అభివృద్ధి పనులతో పాటు సీసీ, బీటీ రోడ్ల నిర్మాణాలకు సంబంధించిన అభివృద్ధి పనులను రానున్న మార్చి చివరి నాటికి పూర్తిచేయాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అధికారులకు సూచించారు. శనివారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, ట్రైబల్ వెల్ఫేర్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.174కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు కృషి చేస్తుందన్నారు. దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని ఆయా గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తనవంతు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ మారుపాకల అరుణసురేష్‌గౌడ్, ఆయా శాఖల అధికారులు రామచంద్రా రెడ్డి, లింగారెడ్డి, జీవన్, రాజు పాల్గొన్నారు.

సాఫ్ట్‌వేర్ కోర్స్ ఉచిత శిక్షణ ప్రారంభం

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత కోసం ఏ.కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో తలపెట్టిన సాఫ్ట్‌వేర్ కోర్స్ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖమంత్రి తన్నీరు హరీశ్‌రావు శనివారం ఖమ్మం పట్టణంలో ఆన్‌లైన్‌లో ప్రారంభించారు. యువత కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్న ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్‌కుమార్‌ను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి ప్రతినిధులు పాల్గొన్నారు



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి హరీశ్‌రావు

ఊరూరా భోగి సందడి



నాగార్జునసాగర్ : భోగి మంటలు వేస్తున్న హిల్ కాలనీవాసులు



హాలియా : జిలకరకుంటతండాలో..



మిర్యాలగూడ : ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు